క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డివిజన్ పరిధి వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో ఈనెల 24న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీఎస్ ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ సాంబరెడ్డి తెలిపారు. పోతన సబ్‌స్టేషన్ పరిధిలోని భద్రకాళి దేవాలయం, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, రంగంపేట, ఎంజీఎం చౌరస్తా ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

లైబ్రరీకి పుస్తకాల వితరణ



హన్మకొండ: టీఆర్‌టీ పరీక్షకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల కోసం డైట్ కళాశాల రిటైర్డ్ లెక్చరర్ సీహెచ్.కేశవులు.. హనుమకొండలోని జిల్లా గ్రంథాలయానికి శనివారం పుస్తకాలు పంపిణీ చేశారు. సుమారు రూ.30 వేల విలువైన పుస్తకాలను గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ అజీజ్‌ఖాన్‌కు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ కరుణకుమారి, సిబ్బంది పురుషోత్తం రాజు, సంతోష్, కుమారస్వామి, పాఠకులు పాల్గొన్నారు.

పసుపు, కుంకుమలతో శ్వేతార్కుడికి అలంకరణ



కాజీపేట: బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా కాజీపేట 63వ డివిజన్ విష్ణుపురిలోని స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దేవాలయంలో స్వామి వారిని శనివారం పసుపు, కుంకుమలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు అయినవోలు రాధాకృష్ణశర్మ ఆధ్వర్యంలో అర్చకులు సహస్రధారలతో పసుపు, కుంకుమలతో అభిషేకం చేశారు. బుద్ధి, సిద్ధి సమేత గణపతికి నిత్య కల్యాణం జరిపించారు. ఉత్సవమూర్తులను మాఢ వీధుల్లో ఊరేగించారు. అన్నపూర్ణ భవన్‌లో భక్తులందరికి అన్నదానం చేశారు. పూజలో ఆలయ వ్యవస్థాపకుడు అనంత మల్లయ్యశర్మ సిద్ధాంతి, సాయికృష్ణ శర్మ, ఆలయ మేనేజర్ రవి, పీఆర్వో మణిదీప్, సుధీర్, హరిస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వరాలయంలో చండీహోమం



కాశిబుగ్గ: మూల నక్షత్రాన్ని పురస్కరించుకుని వరంగల్ కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున కాశీ విశ్వేశ్వరుడికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం చేశారు. ఆలయ యాగశాలలో చండీహోమం వైభవంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని పూజలు చేశారు. మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, కొమురయ్య, కృష్ణమూర్తి, దయాసాగర్, ఉమాశంకర్, వైకుంఠం, భాస్కర్, సతీష్, ఆదిత్య, సంపత్, సందీప్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళా బిల్లును రద్దు చేయాలి



హన్మకొండ: అగ్ర కుల మహిళల కోసం ప్రవేశ పెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును రద్దు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పురేళ్ల రమేష్ డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకిస్తూ పార్టీ ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేడ్కర్ కూడలిలో శనివారం రాస్తారోకో చేసి మహిళా బిల్లు దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సాయిబాబా, రాజు పులమాల, నాయకులు, రూప మహారాణి, రాజేష్, రాకేష్, యుగంధర్, రత్నాకర్, విష్ణు, నరేష్, ప్రసాద్, ప్రతాప్, నాగరాజు, రాహుల్, వేణు, సునీల్, శ్రీకాంత్, అశోక్ పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

హన్మకొండ: పోషణ మాసోత్సవాల్లో భాగంగా హనుమకొండ రాయపుర సెక్టార్ పరిధిలోని సాయినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పలువురు గర్భిణులకు శనివారం సామూహిక సీమంతాలు నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, పోషణ అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అభియాన్ పథకం బాధ్యులు ప్రీతి మాట్లాడుతూ గర్భిణిగా నిర్ధారణ అయినప్పటి నుంచి రెండేళ్ల (వెయ్యి రోజులు) వరకు గల ప్రాధాన్యతను వివరించారు. చిరు ధాన్యాలు, గుడ్లు, పాలు, పండ్ల వంటి పోషకాహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.జ్యోతి, డీడబ్ల్యూహెచ్ ఈడబ్ల్యూజీ లావణ్య, అంగన్‌వాడీ టీచర్లు వాణి, కవిత, రాణి వేదావతి, సబిత పాల్గొన్నారు.

సెల్ఫీ విత్ గణేశ్!

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాథుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈ క్రమంలో గణపతి మట్టి ప్రతిమల వద్ద ఫొటోలు, సెల్ఫీలు దిగుతూ తమ భక్తి భావాన్ని చాటుకుంటున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సెల్ఫీ విత్ గణేశ్ అనే శీర్షికన మట్టి ప్రతిమల వద్ద దిగిన ఫొటోలను ఆహ్వానిస్తూ సాక్షి దినపత్రికలో ప్రచురించిన కథనానికి భక్తులు, పాఠకులు స్పందించారు. ఈ సందర్భంగా గణేశుడి విగ్రహాల వద్ద ఉత్సాహంగా దిగిన ఫొటోలను అధిక సంఖ్యలో డెస్క్‌కు పంపగా, వాటిలో ఎంపిక చేసిన కొన్ని ఫొటోలను భక్తులు, పాఠకుల కోసం ప్రచురించాం.

– సాక్షి నెట్‌వర్క్



సెల్ఫీ దిగుతున్న హనుమకొండలోని బన్సాల్ కళాశాల విద్యార్థినులు



మట్టి ప్రతిమతో పదమటింటి హిమాన్షు



సెల్ఫీ దిగుతున్న చిన్నారి





గోపాలపురంలో మట్టి విగ్రహాలతో హయాన్‌రెడ్డి, సహస్రరెడ్డి





వినాయకుడి ప్రతిమలతో విహాన్‌రెడ్డి, హన్విత్‌రెడ్డి



ఎర్రగట్టు గుట్టలో..



వినాయకుడి వద్ద మహిళ



వరంగల్ లేబర్ అడ్డాలో..



కడిపికొండలో కొండూరి చంద్రశేఖర్..



కడిపికొండలో భక్తుడి సెల్ఫీ



జీఎంఆర్ బృందావన్ అపార్ట్‌మెంట్‌లో..





కాశిబుగ్గలో మట్టి వినాయకుడి విగ్రహం వద్ద..



టీఎన్జీవోస్ కాలనీ ఫేజ్ -2లో..



వడ్డేపల్లి పోలీస్ కాలనీలో..



పూజ చేస్తున్న అడ్లూరి శివదత్త



వరంగల్ గిర్మాజీపేటలో వినాయకుడి వద్ద భక్తులు



సోమిడి రోడ్డులోని బృందావన్ కాలనీలో..



54వ డివిజన్ సగర కాలనీలో..



కుమార్‌పల్లి బుద్ధభవన్ రోడ్డులో..



వరంగల్ లేబర్ కాలనీలో..

చిన్నారి గీసిన గణపతి చిత్రం





హన్మకొండ కల్చరల్: గణపతి నవరాత్రులను పురస్కరించుకుని హనుమకొండ ఎక్సైజ్ కాలనీకి చెందిన చింత లాస్యశ్రీ గీసిన శేషనాగు పడగ కింద కూర్చున్న గణపతి చిత్రం ఆకర్షణీయంగా ఉంది. చిన్నారి పదేళ్ల నుంచే పెన్సిల్ స్కెచ్, రంగులు ఉపయోగిస్తూ చిత్రాలు గీయడం హాబీగా మార్చుకుంది. ఆమె తండ్రి చింత శ్యామ్ సుందర్ భద్రకాళి దేవాలయంలో పీఆర్వోగా విధులు నిర్వర్తిస్తున్నారు. తల్లి స్వర్ణలత గృహిణి.

పనుల్లో అలసత్వం వద్దు

నయీంనగర్: అభివృద్ధి పనుల్లో అలసత్వం వహించకుండా వెంటనే పూర్తి చేయాలని అధికారులను బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశించారు. కుడా కాన్ఫరెన్స్ హాల్‌లో మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్‌తో కలిసి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ మాట్లాడుతూ డివిజన్లలో చేపట్టిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, మున్సిపల్ ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఈఈ రాజ్‌కుమార్, డీఈలు, ఏఈలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

మడికొండ: కాజీపేట మండలం మడికొండ గ్రామానికి చెందిన నార్లగిరి రజిత అనారోగ్యంతో బాధపడుతున్నారు. కాగా, వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1.50 విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రజిత భర్త నార్లగిరి కుమారస్వామికి ఎమ్మెల్యే రమేష్ శనివారం అందజేశారు. కార్యక్రమంలో 64వ డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధికరెడ్డి, నాయకుడు ఆకుతోట ప్రశాంత్ పాల్గొన్నారు.

పార్టీలో చేరిక

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం మడిపల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు శనివారం బీఆర్‌ఎస్‌లో చేరగా, వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే రమేష్ ఆహ్వానించారు.

సంక్షిప్తంగా

30న ముక్తార్ పాషా వర్ధంతి సభ

ఖిలా వరంగల్: ఈనెల 30న నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఐఎఫ్‌టీయూ) జాతీయ ప్రధాన కార్యదర్శి ముక్తార్ పాషా మూడవ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు కోరారు. ఈమేరకు వరంగల్ గవిచర్ల క్రాస్ రోడ్డు జంక్షన్‌లో ఐఎఫ్‌టీయూ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బాలరాజు ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను మానవ హక్కుల వేదిక జిల్లా నేత బండి కోటేశ్వరరావు, తదితరులు శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బన్న నర్సింగం, ఎర్ర జయబాబు, ఇనుముల కృష్ణ, సాంబయ్య, హరిబాబు, అక్బర్, బండి చంద్రమౌళి పాల్గొన్నారు.

విద్యార్థులు గైర్హాజరు కాకుండా చూడాలి

విద్యారణ్యపురి: విద్యార్థులను పాఠశాలలకు తప్పనిసరిగా పంపాలని గైర్హాజరు కాకుండా చూడాలని వారి తల్లిదండ్రులను హనుమకొండలోని సుబేదారి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గుగులోతు నెహ్రూ కోరారు. పాఠశాలలో శనివారం నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాల నుంచి తమ పిల్లలు ఇంటికి వచ్చాక వారిని తల్లిదండ్రులు చదివించాలని సూచించారు. ఇచ్చిన హోంవర్క్ పూర్తి చేయించాలని చెప్పారు. సమావేశంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'ఎస్సీఆర్'లో మాక్ ఎన్నికలు

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం ఎల్లాపురంలోని ఎస్సీఆర్ స్కూల్ ఎక్సలెన్స్‌లో శనివారం మాక్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 1458 మంది విద్యార్థులు, 150 మంది బోధన, బోధనేతర సిబ్బంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల్లో స్కూల్ ప్యూపిల్ లీడర్, అసిస్టెంట్ స్కూల్ ప్యూపిల్ లీడర్, హౌస్ లీడర్, అసిస్టెంట్ హౌస్ లీడర్, జూనియర్ అసిస్టెంట్ హౌస్ లీడర్ పదవులకు ఎన్నికలు నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ జగన్మోహన్ తెలిపారు.

పల్టీ కొట్టిన వాహనం.. ఇరువురికి స్వల్ప గాయాలు

హసన్‌పర్తి: యాదాద్రి – ఆరెపల్లి జాతీయ రహదారి మార్గమధ్యలోని ముచ్చర్ల క్రాస్ వద్ద ఓ కారు శనివారం పల్టీ కొట్టింది. ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు స్వల్ప గాయాలతో ప్రాణాలతో బయటపడ్డారు. కరీంనగర్ జిల్లా కేశవపట్నానికి చెందిన కారు డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తి జాతీయ రహదారి మీదుగా ఆరెపల్లి వైపు నుంచి కరీంనగర్ వైపునకు పయనమయ్యారు. ఈక్రమంలో ముచ్చర్ల క్రాస్ వద్ద చేరుకోగానే కారును వెనుక నుంచి టిప్పర్ ఢీకొట్టింది. దాంతో కారు రెండు పల్టీలు కొట్టింది. అందులో ఉన్న ఇద్దరిని స్థానికులు బయటికి తీసి నగరంలోని ఓ ఆస్పత్రికి తరలించారు. కాగా, ఈ సంఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని కాకతీయ యూనివర్సిటీ పోలీసులు తెలిపారు.

20వ రోజుకు చేరిన కాంట్రాక్టు లెక్చరర్ల దీక్షలు

కేయూ క్యాంపస్: రాష్ట్రంలో యూనివర్సిటీల్లోని కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో యూనివర్సిటీ పరిపాలన భవనం ఎదుట నిర్వహిస్తున్న నిరాహార దీక్షలు శనివారం 20వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల శిబిరంలో కుక్టా అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, తూర్పాటి వెంకటేష్, దయాకర్, శివప్రసాద్, మధుకర్‌రావు, స్వప్న, కల్పన, ప్రసన్నరాణి, చందులాల్, అనిల్, ఆర్‌డీ.ప్రసాద్, విజయకుమార్, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడికి విశేష పూజలు

హసన్‌పర్తి: 66వ డివిజన్ హసన్‌పర్తి ఎర్రగట్టుపల్లి రెబల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి వద్ద శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు పిట్టల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

డీజిల్‌కాలనీలో నృత్య ప్రదర్శన

కాజీపేట రూరల్: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాజీపేట డీజిల్‌కాలనీ రైల్వే అభయాంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం రాత్రి దువ్వ రేవతి బృందం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శనతో పాటు శాంతినగర్ చిన్నారులతో భక్తి పాటలు, నృత్య ప్రదర్శన చేయించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డీజిల్ లోకోషెడ్ సీనియర్ డీఎంఈ స్వరాజ్‌కుమార్, రైల్వే ఎంసీఎంటీ రవీందర్, ఆలయ కమిటీ సెక్రటరీ సూర్యారావు, వెంకటయ్య, ఆంజనేయులు, శంకరయ్య, పద్మారావు, రామకృష్ణ, బాబురావు, శ్రీనివాస్, సురేష్, మనోజ్, హరీశ్, ప్రేమ్, కిశోర్, అర్చకులు ప్రసాద్ శర్మ, రాకేష్ శర్మ పాల్గొన్నారు.

గణపతి ఉత్సవాల్లో 50కిలోల లడ్డూ సమర్పణ

వరంగల్: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 14వ డివిజన్‌లో కమిటీ సభ్యులు గణపతికి 50కిలోల లడ్డూను ప్రసాదంగా సమర్పించారు. అదేవిధంగా ఎన్‌టీఆర్ నగర్‌లో యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, తూర్పాటి సులోచన, సారయ్య, వెంకటేశ్వర్లు, సుదర్శన్ పాల్గొన్నారు. సాయి గణేష్ యూత్ ఆధ్వర్యంలో 21ఏళ్లుగా గణేశ్ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యుడు కృష్ణమాచార్యులు తెలిపారు. సంధ్య, భార్గవి, రేణుక, లలిత, కావ్య, సరిత, లావణ్య, అరుణ పాల్గొన్నారు.

సోమిడిలో అన్నదానం

కాజీపేట: కాజీపేట 62వ డివిజన్ సోమిడిలో గణపతి మండలి సభ్యుల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ప్రారంభించారు. గణపతి దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు గుర్రపు కోటేశ్వర్, బోయిని కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గలో..

కాశిబుగ్గ: కాశిబుగ్గలోని పలు డివిజన్లలో వినాయకుడి మండపాల వద్ద శనివారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. 35వ డివిజన్ పాడి మల్లారెడ్డి, పుప్పాలగుట్ట, లక్ష్మి గణపతి నగర్‌లో స్థానిక కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి భక్తులకు భోజనం వడ్డించారు.

శివనగర్‌లో..



ఖిలా వరంగల్: వరంగల్ శివనగర్‌లోని సత్యనారాయణ దేవాలయం, నాలుగు జెండాల వద్ద సామాజిక వేత్త మేరుగు అశోక్, గద్దం రవి సంయుక్త ఆధ్వర్యంలో మహాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సుంచు మాధవ్, చింతం రాజు, సందెల రాంబాబు, బేర కిషన్, కలకోట్ల శ్యామ్, చిదురాల సాయి, సిరిమల్ల శ్రీకాంత్, సంతోష్, సూరజ్, సాగర్, సుంచు భాగ్యమ్మ, వెంగళదాస్ జ్యోతి, రమేష్ రాము పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌టీ రోడ్డులో..

వరంగల్ చౌరస్తా: ఆర్‌ఎస్‌టీ రోడ్డులోని వరంగల్ బులియన్ జ్యువెల్లరీ, డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నగర మేయర్ గుండు సుధారాణి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గుండు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తోట హరీష్, ప్రధాన కార్యదర్శి గార్లపాటి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షుడు పడిశాల నాగరాజు, సహాయ కార్యదర్శి ముంద్రాతి రాజేష్, ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు కల్పించాలి

కరీమాబాద్ : పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. జిల్లాలోని మండలాల వారీగా అధికారులతో పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలపై శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ తాగునీరు, విద్యుత్, వాష్‌రూంలు, ర్యాంపులు, రహదారి తదితర సదుపాయాలు లేని పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెంటనే నివేదిక పంపించాలని సూచించారు.సమీక్షలో గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, అధికారులు పాల్గొన్నారు.


గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

గీసుకొండ : గర్భిణుల ఆరోగ్యంపై వైద్యులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె.వెంకటరమణ సూచించారు. గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్‌లోని మొగిలిచర్ల వెల్‌నెస్ సెంటర్‌ను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడారు. గర్భిణులు తీసుకోవాల్సిన పోషకాహారం, కుష్టువ్యాధి, కీటక జనిత వ్యాధులపై అవగాహన కలిగించారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ గోపాల్‌రావు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

142 జీఓ రద్దు చేయాలని వినతి

గీసుకొండ : వైద్య, ఆరోగ్యశాఖలో రైషనలైజేషన్ కోసం జారీ చేసిన జీఓ 142 అశాస్త్రీయంగా, అసంబద్ధంగా ఉందని వెంటనే రద్దు చేయాలని టీఎన్జీఓస్ నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె.వెంకటరమణను కలిసి వారు వినతిపత్రం సమర్పించారు. ఎన్జీవోస్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మాడిశెట్టి శ్రీనివాస్, రజనీకాంత్ ఆధ్వర్యంలో టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల రాంకిషన్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, కేంద్ర సంఘం ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్, కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, కోశాధికారి పాలకుర్తి సదానందం, డిప్యూటీ డెమోలు అనిల్‌కుమార్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'తొలిమెట్టు, ఉన్నతి' నిర్వహించాలి



కాశీబుగ్గ సెంటర్ : అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాలను ఎటువంటి తేడాలేకుండా నిర్వహించాలని వరంగల్ డీఈఓ వాసంతి ఆదేశించారు. శనివారం జిల్లాలోని 138 పాఠశాలలను ఎంఈఓలు, మండల నోడల్ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలతో డీఈఓ వాసంతి వేర్వేరుగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వే ప్రాక్టీస్ టెస్ట్–1 పరిశీలించారు. నెల చివరి నాలుగో శనివారం తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించారు.

ఎన్నికల నిర్వహణకు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

హన్మకొండ అర్బన్: జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా, సమన్వయంతో నిర్వహించేందుకు అధికారులు సిద్ధం కావాలని హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోరారు. శనివారం కలెక్టరేట్‌లో సీపీ రంగనాథ్, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఓటుహక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటింగ్ ప్రక్రియపై అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహన ఏర్పర్చుకోవాలన్నారు. సీపీ రంగనాథ్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ సూచనలు పాటించాలన్నారు. వరంగల్ అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డీసీపీ బారీ, డీఆర్వో వైవీ గణేష్, రెండు జిల్లాల ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు

తహసీల్దార్లు పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలి

ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు సజావుగా చేయాలని, వాటిని తహసీల్దార్లు స్వయంగా పరిశీలించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో మండల అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సదుపాయాలపై నివేదిక ఇవ్వాలన్నారు.

ప్రపంచ ఔషధ రంగంలో 'భారత్' దిక్సూచి



విద్యార్థికి పట్టా అందజేస్తున్న అతిథులు

కరీమాబాద్: మానవాళికి కరోనా ఒక గుణపాఠం నేర్పిన సందర్భంలో అంతర్జాతీయ స్థాయిలో భారత ఔషధ రంగం తన సామర్థ్యాన్ని చాటుకుని ప్రపంచానికే దిక్సూచిలా నిలిచిందని డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ డాక్టర్ ఏ.రాంకిషన్ కొనియాడారు. వరంగల్ ఉర్సుగుట్ట తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం అధ్యక్షత వహించగా రాంకిషన్, ఐడీఎంఏ అధ్యక్షుడు డాక్టర్ జే.రాజమౌళి, అసిస్టెంట్ డ్రగ్ కంట్రోలర్ డాక్టర్ వినయ్‌కుమార్ గుప్తా, కేయూ ఫార్మసీ కళాశాల డీన్ ప్రొఫెసర్ డాక్టర్ నర్సింహారెడ్డి హాజరయ్యారు. అనంతరం విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, డైరెక్టర్ తాళ్ల వరుణ్, వైష్ణవి, అధ్యాపకులు డాక్టర్ బేతి శ్రీనివాస్, పుష్ప, సత్యనారాయణ, కల్పన, నాగిరెడ్డి, శ్రీనివాస్, రఘునందన్, శ్రీధర్‌బాబు, కమల్ యాదవ్, అనిల్‌కుమార్, వెంకటేశంతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.